కథ

వీరాజీ

అదృశ్య చిత్రకారుడెవరో తన కుంచెతో అలౌకిక మైన వర్ణచిత్రాలను వేస్తున్నట్లుంది. ఆకాశం మీద సంధ్య. కొన్ని క్షణాల్లో రాత్రి వస్తుందని కాదు గానీ, యింటికి పోవాలనీ, సినిమాకు అందుకోవాలనీ తహతహపడే నగర వాసులతో బాట రద్దీగా వుంది. అన్ని దిక్కులా సందడిగా వుంది.

రివ్వున సైకిలు దిగిన నన్ను చూస్తూనే, అప్పన్న, కిళ్లీలు కడుతు న్నవాడల్లా, ''రాండి బాబూ! యిదుగో మీ కిళ్లీయే కడుతున్నా!'' నన్నాడు.

''నాలుగు చార్మినార్ కొట్టవోయ్!''

''ఒక జింజరు కొట్టు... జల్దీ పోవాలి!''

''అప్పన్నా, మంచివాడివిగానీ, రెండు గోల్టుపేకులిచ్చి పద్దు రాసుకో బాబూ!''

''అదుగో... అదేనయ్యా అప్పన్నా నీతో గొడవ... కాస్త రాలనీ... జర్దాతో మేడలు కట్టవుగా!''

ఇట్లా వుంది అప్పన్న కొట్టు. మంచి రద్దీగా వుండే వేళ అదే! అప్పన్న అందరికీ సమాధానాలు, వస్తువులూ కలిపి యిస్తూనే నా కిళ్లీ కడుతున్నాడు.

''కాస్త పిప్పరమెంటు పువ్వు వెయ్యి'' నేను చెప్పాను.

'ఓ... వేసేనుగా.... నాకు తెల్సు. మీ కిళ్లీ స్పెషల్'' అంటూనే కిళ్లీ అందించేశాడు.

కిళ్లీలో పిప్పరమెంటు పువ్వు వుండదని నాకు తెలుసు. ఎందుకులే వాడితో తగాదా! వాడి పిల్లల తాపత్రయం వాడిది. ''మరి యిలాంటి చిన్నమెత్తు లాభాలే కదా వ్యాపారం అంటే'' అనుకున్నాను.

''బాబూ ఒక్క కానీ డబ్బిచ్చుకో... నీ కడుపు చల్లగా.. నీకు చక్కని చుక్క వస్తాది''నులిమేసిన కాగితంలా ముడతలు పడ్డ మొహం... ముగ్గుబుట్ట లాంటి జుట్టు... ఒక చేత కర్రాకర్రలాంటి రెండో చెయ్యి జాచింది ముష్టిది.

అప్పుడే వెలిగిన మెర్క్యురీ ట్యూబు లైటు నైలాను కాంతులు దాని ముగ్గుబుట్ట తలలో దోబూచులాడుకుంటున్నాయి.

''రోజూ యిదో వాడుక ఏమిటి అవ్వా నాకు ! నేనూ పేద వాణ్నే.....'' అంటూ జేబులు తడుముకున్నాడు.

అప్పన్న కొట్టుకేసి తిరిగాను. అప్పన్న ఆకులను సున్నం రాస్తునే... ''దాని కాడ చిల్లరకేం కొదవ బాబూ? అయిదు రూపా యలకి కావాలంటే నయాపైసలు లెక్కెట్టి పోస్తది'' అన్నాడు, అవస రం గుర్తించి.

''అప్పన్న బాబు మాటకేం గాని బాబయ్యా, కానీ డబ్బు వొడె య్యండి....'' ప్రాథేయపడుతూ అంది ముసిల్ది.

''పాపం... ఈ వయస్సులో యిది ముష్టెత్తుకోవలసివచ్చింది? ఐనా అది ఎంత మందిని పోషించాలో ఏమో! బహుశా పోలీసుల్ని తప్పించుకుతిరిగే పోకిరి కొడుకూ, దారంటా వారంటా విటులను వెతుక్కునే చెడిపోయిన కూతురూ, కన్నూ, కాలూ లేని మనుషు లేమో... ఎన్ని కాని డబ్బులైతే దాని అవసరం తీరుతుంది? ప్చ్! ప్చ్...!

బాధ్యతలు ముష్టివాళ్లకైనా తప్పవా? అసలవి బాధ్యతలేమిటి, అనుబంధాలు కాని! ఏమైతేనేం? నా చదువు కోసం నేను సైకిలు మీద ఆ వూళ్లో రెండున్నర సంవత్సరాలుగా తిరుగుతున్నా. ముసిల్ది రోజూ నన్ను పలకరిస్తుంది. రోజు కానీడబ్బు అడుక్కుం టుంది. ఒక్క రోజన్నా ఆబ్సెంట్ అవదు.

నిత్యమూ నాకు చక్కని చుక్క వస్తుందని జోస్యం చెబుతుంది. నేనీ సంగతే శ్యామలతో అందామనుకుంటాను. ''నీ గురించే రోజూ ఆ ముష్టిది నాకు సోది చెబుతుంది. నీ అందం గురించే నాకు రోజూ ఆ ముష్టిది డబ్బులు తీసుకుని హామీ యిస్తుంది'' అని. కాని చెప్పలేకపో యాను. శ్యామల వేళాకోళం చేస్తుందని భయమా? ముసి ల్దాని మీద ప్రేమా? ఎందుకో?

అప్పన్న దుకాణం మీద రద్దీ ఎప్పుడూ వుంటుంది కానీ ఆ వేళ లేదు. వాన కురుస్తున్నది. మొన్ననగా పట్టింది ముసురు, నిన్న ఆదివారం. ఇవాళ అప్పన్న కొట్టు మీద రద్దీ పల్చబడింది. రోడ్లు చితచితలాడుతున్నాయి. ఈదురుగాలి వీస్తున్నది.



అప్పన్న కొట్లో దీపం చుట్టూ ఒకటీ అరా గుడ్డి యీగలు వాలుతున్నాయి. అప్పన్న కొట్లో రేడియో వెచ్చని కుంపటిలా వెలుగుతూ, "ప్రేయురాలి కౌగిలి కన్నా హాయియే లేదురా" అంటూ సన్నగా పాడుతున్నది. ముసల్ది కనపడలేదు. నాకేదో వెలితిగా వుంది.

ముసల్ది పాపం, "ఎన్నాళ్ళయ్యిందో యిలా ముష్టెత్తుకొంటోంది... ఏ చెట్టు కిందో వుంటోంది." రెండుసార్లు పాపం అన్న మాటలు మాత్రం విన్నాడు అప్పన్న.

"అదేంటి? పాపం పాపం... అంటారు బాబూ మీరు? డబ్బును చూస్తే పాపం ఏంటి? అది యిప్పుడే కదా నాకాడ చిల్లర యిచ్చి నోట్లుచ్చుకుపోయింది!"

అప్పన్న మాటల వల్ల నాకు ఆశ్చర్యం ఎందుకు కలగాలో? అప్పన్న అది గమనించలేదు కానీ, యింత ముసురులోనూ, ముసిల్దానికి రెస్టు తీసుకోడానికి అవకాశం లేదంటే నాకు జాలేసింది. "అయినా నోట్లా?" అన్నాను బైటికి.

"అవునండి.. రోజుకది పది రూపాయలైనా ఆర్జిస్తుంది. నా కాడ ఆ చిల్లరంతా యిచ్చి నోట్లు తీసుకుంది. అమ్మబాబో! పైసా కాడ దానంత పట్టు మరెవ్వరికీ లేదు!" అప్పన్న కిళ్లీ కట్టి అందించి,"ఛీ ఏం ముసురో! బిజినెస్సు డల్లయిపోనాది" అన్నాడు బాధగా.

"బాబో ధర్మం... దిక్కుమాలిందాన్ని"

ఆశ్చర్యం ? రోజూ వచ్చే ముసిల్దే! కుళ్లు గోనె పట్టా కప్పుకుంది. అక్కడక్కడా కిరసనాయిలు డాగుల్లాగా దాని మీద మరకలున్నాయి.

ఇంత చలిలో వచ్చిన దాని అవస్థకి నాకు కోపం వచ్చింది. "ఏయ్ ముసిలీ, నీకు వానా... వరదా లేదూ... కొంపా గోడూ లేదూ? ఫో ఫో !" చీదరించుకున్నాను నేను, దూరంగా జరిగి.

"కొంపేటి నాయనా, నాలాంటి దిక్కు మాలినదానికి? ఆయన్నీ మీలాంటి మారాజులకి, బక్కదాన్ని మీరో కానీఆరో కానీ యిస్తే చాలు బాబూ..." చలిజ్వరం వచ్చిందో... చలికే వొణుకుతోందో!

పావలా కాసు పడేసి, అక్కణ్నుంచి రిక్షా ఎక్కిపోయేను నేను. "చక్కని చుక్క వస్తది బాబూ నీకు!" అన్న దాని సొణుగుడు వినీవినట్లు వెళ్లిపోయేను.

వాన వస్తే సైకిలు కూడా రాదు రోడ్డు మీదకి. బురద అంటే భయం నాకు. కాని యీ ముసిల్ది పాపం... అడుక్కొంటే కాని గడవదు కాబోలు దానికి. ఐనా మన దేశంలో యీ ముష్టి "వృత్తి" యిట్లా పెరుగుతోందేం? ఎందుకు నన్ను యీ ముష్టిదాని ఆలోచనలు పీడలాగ ఆవహించి వదలకుండా వున్నాయి! ఎందుకో తెలియదు.

పాఠాలు చదువుకోవాలి. చాకలివాని దగ్గరకెళ్లి బట్టలు తెచ్చుకోవాలి. రాఘవతో చెప్పా, శ్యామల రేపు కాలేజీకొస్తే ఆదివారం ప్రోగ్రాం మాట్లాడుకోవాలి. ఇవన్నీ ఆలోచనలే. ముసురుపడితే అన్నీ ఉత్త ఆలోచనలే అవుతాయి గాని, ఈ ముసిలిదాని ఆలోచన ఎందుకూ నాకు?

పది రూపాయిలార్జిస్తుందా అది రోజుకి? దాన్నేం చేస్తుంది? (నా పరిశోధన మీద నాకు నమ్మకం వుంది).

నాలాంటి మారాజుకా యిల్లు? ఏదీ... మా తాతగారిదీ అద్దె కొంపే.మా నాన్నగారు అంటే మేం మా వూళ్లో వుంటున్నదీ, అద్దె కొంపే. దానికేం తెల్సు... దాని బ్రతుకే హాయి, ఉద్యోగుస్తులకన్నా వ్యాపారస్తులు నయం!

000

వానాకాలం వెళ్లిపోయింది. శీతాకాలం వచ్చింది. అదీ వెళ్లింది. అప్పన్న కొట్టు దగ్గర ముసిల్ది ఎండిపోయిన అరటి డొప్పలా అవుతున్నది. కాలం దాని శరీరం మీద రాస్తున్న వయసు పద్దులు, ముడుతలు ముడుతలుగా ఎక్కువవుతున్నాయి. కాలేజీలలో కోర్సులు ఎలాగో సాగుతున్నాయి. అప్పన్న బాకీ అడిగేడు. "పద్దు చెల్లించరా బాబూ?" అన్నాడు.

నా మొహం కళావిహీనమైంది. "రేపు ఇస్తా అప్పన్నా!" అన్నాను. నా దగ్గర పావలా వుంది. నా ఫ్రెండు రాఘువేంద్రరావు, "పాతికకు తక్కువ కాకుండా, ఏభయికి ఎక్కువ కాకుండా చూస్తా. రూముకి ర"మ్మన్నాడు. ఆ అప్పు చెయ్యాలి. ఈ అప్పు తీర్చాలి.

ముసిల్ది మాత్రం మరింత ముసిలిగా "బాబూ!" అన్నది.

"ఎందుకూ?" అన్నాను నేను.

"ఇంకెందుకు? నీ పెళ్లాం చక్కని సుక్కవ్వాలని నేను భగవంతుణ్ణి ప్రార్థించొద్దేంటి?" నవ్వింది బొక్కి పళ్లతో డొక్కు దవడలూగుతూ వుంటే, గాజు కాయల్లాంటి కళ్లు కదిపి.

"ఏడిశావ్!" అని నా మామూలు పడేశాను నేను. "నాకు ఫస్టు క్లాసు రావాలని అడుగు దేవుణ్ని" ఈ మాటలు మాత్రం లోపలే అనుకున్నాను. దాని ఆశీర్వాదం మీద ఆశ ఎందుకు నాకు?

మర్నాడు అప్పు దొరికింది. రాఘువేంద్ర రావు మంచివాడు.

ఇంత చలిలో వచ్చిన దాని అవస్థకి నాకు కోపం వచ్చింది. "ఏయ్ ముసిలీ, నీకు వానా... వరదా లేదూ... కొంపా గోడూ లేదూ? ఫో ఫో !" చీదరించుకున్నాను నేను, దూరంగా జరిగి. "కొంపేటి నాయనా, నాలాంటి దిక్కు మాలినదానికి? ఆయన్నీ మీలాంటి మారాజులకి, బక్కదాన్ని మీరో కానీఆరో కానీ యిస్తే చాలు బాబూ..." చలిజ్వరం వచ్చిందో... చలికే వొణుకుతోందో! పావలా కాసు పడేసి, అక్కణ్నుంచి రిక్షా ఎక్కిపోయేను నేను. "చక్కని చుక్క వస్తది బాబూ నీకు!" అన్న దాని సొణుగుడు వినీవినట్లు వెళ్లిపోయేను.

అప్పు తీర్చాలని, మిట్టమధ్యాహ్నం యింటర్‌వెల్‌లోనే బయలుదేరాను అప్పన్న కొట్టుకి. అప్పన్న బాకీ చెల్లుబెట్టుకొని ప్రసన్నంగా పిపరమెంటు పువ్వు, ఏలకులు, అవీ దట్టించిమరీ కిళ్లీ కడుతున్నాడు.

"అదుగోనయ్యా, దీని తస్సాదియ్యా! ముసల్దానికి అంత దూరం చూపెట్లా ఆనతాదో గానీ... చూసిందంటే చాలు, మిమ్మల్ని గద్దలా గొచ్చి వాల్తాది!" అప్పన్న మాటలకి గభిక్కున నేను రోడ్డు మీదకి చూశాను.

ముసలమ్మ కర్ర సాయంతో అటు వేపు పేవుమెంటు మీద నుంచి దిగి, అప్పన్న దుకాణం కేసి వస్తున్నది. అదే ఓనంలో అటు మలుపులో లారీ, యిటు నుంచి బస్సూ హారన్ వేసేయి.

నేను ముసిలిదాని గురించి ఆగేటంతటి మూర్ఖుణ్ని కాను. అవకాశమైతే దాటేద్దామన్నట్లు. చెంగున (ఒక చేత్తో కిళ్లీ నోట కుక్కుతూనే) సైకిలు మీద కెగిరిపోయేను. లారీ వచ్చింది కుడి వేపుగా.

ముష్టిదానిది తప్పే కానీ. లారీల కది అలవాటు కూడాను. ఒక స్కూటర్ నన్ను ఢీకొనవల్సినదే... లేకపోతే అదే లారీ కిందికి దూరిపోతుంది. కాని లారీ, బస్సు, స్కూటరుమూడు వాహనాల మధ్యకే మూడు కాళ్ల ముసిల్ది వచ్చేసింది!

"బాబయ్యా!" లారీ వెంట్రుకవాసిలో తప్పింది. కానీ ముసిల్దాని కర్ర పడిపోయింది, దాని మడ్ గార్డ్ తగిలి.

నాకు ఏం చేయాలో తోచలేదు. హేండిల్ బారు గిర్రున తిరిగింది. నన్ను ఢీకోవాల్సిన స్కూటర్ తప్పించుకొని కర్ర కోసం వంగిన ముసిల్దాన్ని ముట్టేసింది.

"అమ్మో భగమం.....!" అంతే.. ముసల్దాని స్పృహపోయి వుంటుంది.

నా నాలిక్కర్చుకుంది. నోటంట తాంబూలం పండినట్లు చిక్కని నెత్తురు కారి పోతున్నది. స్కూటర్ మీద కూడా యువకుడే వున్నాడు. కోటుతో సహా తడిసిపోయేడు అతగాడు. జనం గుమిగూడేలోపున మాకు నోరు పెగల్లేదు.

ఆయాసంతో వగర్చి లేచాను. స్కూటర్ వాలా పారిపోవడం చేత గాక, "అరె! అరె! డాక్టర్... యిక్కడెవరేనా డాక్టర్..." అంటున్నాడు. నాలిక తెగినట్లుంది. అతని ఉచ్చారణ కూడా అదోలా వుంది.

ఇంతకీ లారీ పారిపోయింది. జనం లారీల దూకుడు గురించీ, దౌర్జన్యధోరణి గురించి చర్చించుకుంటున్నారు.

నేను సైకిలు అలాగే వదిలి, అంబులెన్సుకి ఫోన్ చేశాను (అది వెంటనే వస్తుంది అని నమ్మకం వుండి కాదు...).

స్కూటర్ వాలా అంటున్నాడు. "పాపం లారీ కింద పడిపోయింది. అసలు దీన్ని రక్షించగలమనే భ్రమతో మేం ఇద్దరం కూడా తుక్కుతుక్కు అయిపోదుము."

"అదేమయ్యా, నీ బండి కింద కదూ పడతా!"అన్నాడు ఒకడు, స్కూటరిస్ట్‌తో.

"పాపం ఆస్పత్రిలో మొదట చేర్పిద్దాం వుండండి" అన్నాను నేను.

అప్పన్న బడ్డీలో నుంచి తొంగి చూసి, "లాభం లేదు బాబూ, ముసిల్దానికి నూకలు నిండుకున్నాయి" అన్నాడు.

ఒకరు జట్కాను పిలిచేరు. నలుగురు నెత్తురుతో తడిసిన ముసిలిదాన్ని అందులో పారేశారు.

"ఇస్తారులే యీ పెద్దమనుషులు అయిదు రూపాయలు" హామీ యిచ్చాడు జట్కావాడికి అవారా వృత్తిలో వుంటున్న 'బుష్ కోటు' ఒకడు, నన్ను నేరస్తుడిలా చూస్తూ.

నేను స్కూటర్ వాలా మొహం చూసేను!

అతగాడు దీనంగా నా మొహంలోకి చూశాడు. మా ఇద్దరినీ దారుణమైన ప్రమాదానికి గురి అయిన ముసలిదాని ప్రాణాలను తీసిన హంతకులమన్నట్లు జనం చూశారు.

"సరే, ఆ లారీ దొరక్కపోదు. నేను రిపోర్టు యిస్తా"నన్నాడు స్కూటర్‌వాలా.

తన ప్రాణం తనకు తీపి కదా!

ఎందుకో తెలీదు కానీ, "అదేమయ్యా, నీ స్కూటర్ మట్టేసింది కదూ...?" అన్న మాటలు రానే లేదు, నా నోటి వెంట.

"అసలు దాని తలకాయ రోడ్డు మీద రాయికి తగిలి కన్నం పడింది. పాపం! బ్రతుకుతుందంటా?" అన్న స్కూటర్‌వాలా మొహమంతా చెమటలు పోసేయ్. అట్లా మాట్లాడుతూనే వున్నాడు దారి పొడుగునా.

అతగాడు దీనంగా నా మొహం లోకి చూశాడు. మా ఇద్దరినీ దారుణమైన ప్రమాదానికి గురి అయిన ముసలిదాని ప్రాణాలను తీసిన హంతకులమన్నట్టు జనం చూశారు. "సరే, ఆ లారీ దొరక్కపోదు. నేను రిపోర్టు యిస్తా"నన్నాడు స్కూటర్‌వాలా. తన ప్రాణం తనకు తీపి కదా! ఎందుకో తెలీదు కానీ, "అదేమయ్యా, నీ స్కూటర్ మట్టేసింది కదూ...?" అన్న మాటలు రానే లేదు, నా నోటి వెంట. "అసలు దాని తలకాయ రోడ్డు మీద రాయికి తగిలి కన్నం పడింది. పాపం! బ్రతుకుతుందంటా?" అన్న స్కూటర్‌వాలా మొహమంతా చెమటలు పోసేయ్. అట్లా మాట్లాడుతూనే వున్నాడు దారి పొడుగునా.

నాకు ముసల్ది రక్తంలో తడిసి ముద్దయిన ముసిల్దిఅరుపచ్చగాపసుపు పచ్చగాతెల్లగా ఎండలో .... నల్లగా రకరకాలుగా అగుపిస్తోంది. కళ్లు తిరుగుతున్నాయి.

ముసిల్ది బ్రతికితే? ముసిల్ది చస్తే? ఏమో! మేం యిద్దరం. ఇవతల లోపల మా పెళ్లాలు పురిటి నొప్పులు పడుతూవుంటే ఆందోళనపడుతున్నట్లు కూర్చున్నాం. ఎందుకు?

నా సైకిల్ కింద పడ్డా మనిషి చావదు. ఏమో ముసిల్దాని ప్రాణం. కొడిగట్టి ఆరిపోతూవున్న దీపం. సైకిల్ కింద పడ్డా చచ్చేదేమో! కాని అది ఆ నా కాన్డబ్బుల కోసం యీ దారుణమైన ప్రమాదానికి గురైంది. ఇక స్కూటర్ వాలా తన చక్రాల కింద పడలేదని బుకాయించేడు. అందుకు సాక్ష్యం నన్ను నిలబెట్టాడు కూడాను. నాకు తెలుసు. అతగాడికి తెలుసు. కాని ఎవరికీ తెలియదు. ముసిల్ది బ్రతుకుతుందని నా ఆశ. ఎందుకు బ్రతకాలి? ఏమో! 'అది బ్రతికితే చాలు అదే పదివేలు' అనుకున్నాను.

"ముసిల్ది యీ పాటికి..." అతగాడి మాటలో మధ్యనే ఒక నర్సు వచ్చింది లోపల్నించి. "చావా"లని కాబోలు స్కూటర్‌వాలా ఆశ.

"బ్రతకదు సార్, ఒక్కసారి ప్లీజ్.." అంటూ, మమ్మల్ని లోపలికి రమ్మని సైగ చేసింది నర్సు.

"ఇంపాజిబుల్!" డాక్టరంటున్నాడు.

"కాని తెలివొచ్చింది" నర్సు చెప్పింది.

"అదే ఆశ్చర్యం! దాని వస్తువేదో అత్యంతప్రాణపదిలమైనది దానిక్కావాలి... పాపం ఆశ తపన అలాంటిది. ఐ డోంట్ థింక్ యూ బిలాంగ్ టు హర్" అడిగాడు మమ్మల్ని డాక్టర్.

డాక్టర్ మాటలకి మేమిద్దరం తక్షణం "అదో ముష్టిది పాపం!" అన్నాం. "లారీ కింద పడ్డది" అన్నాం కోరస్‌గా.

"బా.బ.య్యా నా కాయితం నో. టు. నా... నా " ఎండి వొరుగైపోయిన దాని నరాల్లో అంతా నెత్తురే. కాని అంతా ప్రవహించిపోయింది. ఇక ఆశ చివరి శ్వాస. అదే వుంది.

"కాని ఆ నోటు ఏమిటి?"

"బహుశా పదో ఐదో నోటు అయ్యుంటుంది. ముసల్దానికి బ్యాంకా? ఇన పెట్టా, బొడ్డులో వుందేమో!" అన్నాను నేను.

"నో సర్! ఏమీ లేదు" అప్పటికే వెదికింది కాబోలు నర్సు చెప్పింది.

నేను ఐదు కాయితం వొకటిఅప్పు చేసిన అయిదు రూపాయిల కాయితం ఒకటినా జేబులో నించి తీశాను. ముసిల్ది ప్రాణాలతో పోరాడుతున్నది. ఆశతో తన నోటు కోసం మృత్యువుతో కుస్తీ పడుతున్నది. ఆ కాయితం వంగి, సగం కళ్లు మూసుకునే ఆ నెత్తురు కండను చూడలేక దాని కనుల ముందు వుంచి, "అవ్వా! నీ నోటు" అంటూ, యిటూ అటూ వూపేను.

ముసిల్దానికి నిద్ర తెలివి వచ్చినట్లయింది. దాని కళ్లు వెలిగించిన దీపాలల్లే విడ్డాయి కాని, నోటును తడుముకుందికి దాని చేతులు లేవలేదు. ఐదు కాయితం అట్టే చూసి, కాదన్నట్టు తల తిప్పేసింది.

"బాబయ్యా నా కాయితం ...." మళ్లీ ఎగశ్వాసలో అంటున్నది!

నర్సుకొచ్చింది సమయస్ఫూర్తి! ఒక కాయితం మడత తెచ్చి దాని చేతిలో వుంచి "ఏయ్! ముసిలీ! అదేనా నీ కాయితం?" అన్నది.

నిస్సత్తువుగా దాని అర చెయ్యి ముడుచుకుంది. కాయితం చేతితో తడుముకుంది. ఏదో నమ్మకం కుదిరిందల్లే వుంది. అంతే, ఆ చెయ్యి బిగిసిపోయింది.

"నా ప్రాణం... నా పేనం... కాయితం..." అన్న ముసిల్ది యిక ముసిల్ది కాదు... కళేబరం... ఒట్టి కట్టె...!

మిగతా అంతా మామూలే. చావులన్నీ ఒకటే. పోతే దిక్కుమాలిన ఈ చావుకి, మిగిలిన చూపులకి జరిగే అంత్యక్రియల్లో తేడా వుంది.

నేను, స్కూటర్ వాలా చాలా విచారించేం.

పోలీసులొచ్చారు. లారీ వాణ్ని పోలీసుల దగ్గర తిట్టేం.

ఎందుకు? ఆత్మరక్షణ కోసం.

స్కూటర్‌వాలా నేను వెళ్లే దిక్కుకి అభిముఖంగా తన స్కూటర్

## తెలుసుకుందాం

6 లక్షల 37 వేల 700 చ.కి.మీ. వైశాల్యం, 85 లక్షల 91 వేల 625 మంది జనాభా ఉన్న సముద్రతీరదేశం సోమాలియా. ఇటాలియన్ సోమాలీలాండ్, తూర్పు బ్రిటిష్ సోమాలీలాండ్‌ని కలిసి, 1 జూలై 1960లో సోమాలియాగా ఏర్పడింది. అక్కడ మాట్లాడే భాషలు సోమాలియా, ఆంగ్లం, అరబ్, ఇటాలియన్. ముస్లింమతం, వ్యవసాయ ప్రధానదేశం. దరిద్రం తాండవించే ఆ దేశంలో ఒక స్థిరమైన ప్రభుత్వపాలనలేదు. "దాచుకునే దొంగల దేశం"గా దానికి ముద్ర పడింది. సముద్రపు దొంగలకిది మంచి స్థావరం. అక్కడి మామూలు వ్యక్తి సంవత్సర ఆదాయం 600 డాలర్లుంటే, సముద్రపు దొంగలది మాత్రం ఏడాదికి 30 వేల డాలర్లు. ఆ డబ్బుతో అత్యాధునిక ఆయుధాల్ని, నౌకల్ని కొంటారు. వారి దగ్గర సెటిలైట్స్ ఫోన్లు కూడా ఉన్నాయి. 1992లో దుర్భరమైన కరవు కాటకాలతో, గృహయుద్ధాలతో అల్లాడింది ఆదేశం. 8 లక్షల పైగా జనం కెన్యా పారిపోయారు. సముద్రపు ఓడల్ని దారిమళ్లించి ఎత్తుకుపోవటం ఇక్కడ వ్యాపారంగా. దీని రాజధాని మొగాదిశల.

## బాటిక్ బట్టల అందం

బాటిక్ అంటే అద్దకం అని చెప్పొచ్చు. జావాసుమత్రలో "అమబ్బా" అనే పదం నించి బాటిక్ శబ్దం పుట్టింది. జావా స్థానికభాషలో బిటిక్ అంటారు అంటే డాట్, పాయింట్, చుక్క అని అర్థం. అజంతా, ఎల్లోరా శిల్పాల దుస్తులు, తలపాగాలపై బాటిక్ చేసినట్లుంది. హాండ్ బాటిక్, బ్లాకు బాటిక్ అని రెండు రకాలు. ప్రపంచంలోని చాలా దేశాల్లో హ్యాండ్ బాటిక్‌నే ఉపయోగిస్తారు. ఇండోనీషియా, మలేషియా, థాయిలాండ్‌లలో బ్లాక్ బాటిక్ వాడుకలో ఉంది. దీనిలో ప్రింట్ తీయటం తేలిక, త్వరగా అవుతుంది. బాటిక్ ఇంకోపేరు వాక్స్‌రైటింగ్. వాక్సింగ్, డైయింగ్, డీ-వాక్సింగ్ అని మూడు విధాలుగా చేయొచ్చు. కలర్, సాల్ట్ వాక్స్ బజారులో తేలిగ్గా లభిస్తాయి. కలర్స్‌లో 3 రకాలు నెఫ్తాల్, యాసిడ్ బేస్ అని. నెఫ్తాల్‌ని గ్లిసరిన్, సోడియం నైట్రేట్‌తో కలిపి, వేడినీడితో రంగుని తయారు చేస్తారు. బజారులో దొరికే బేస్ కలర్ పౌడరుగా ఉంటుంది కాబట్టి, ముందురోజు రాత్రి మట్టి పాత్రలో తడిపి, ఆలం కలిపి వాడతారు. ముందురోజు రాత్రి బట్టని నీటితో నానేసి మర్నాడు ఆరేసి ఇస్త్రీ చేస్తారు. ఒక మీటరు బట్టకి ఒక చిన్న చెంచా రంగు సరిపోతుంది. బట్టని చెక్క ఫ్రేంలో బంధించి డిజైన్ వేస్తారు. ఆపై డిజైన్ అక్కరని చోటు వాక్సింగ్ చేసి రకరకాల రంగుల సొల్యూషన్స్‌లో ముంచుతారు, ఆపై సాల్ట్ సొల్యూషన్‌లో ఉంచుతారు. ఇదే డైయింగ్. ఇక డీ-వాక్సింగ్ అప్పుడు పెద్ద పాత్రలో నీరు వేడిచేసి, సన్‌లైట్ సబ్బుముక్కలేసి ఉప్పు కలిపి ఫాబ్రిక్‌ని ముంచితే చక్కగా డిజైన్ కొట్టొచ్చినట్లు కన్పడుతుంది. ఆపై ఫాబ్రిక్‌ని ఉతికి ఆరేసి పాలిష్ చేస్తారు. చేతికి గ్లవ్స్ తొడుక్కుని ఈ పనులు చేయాలి. ఇంత కష్టం ఉంటుంది కాబట్టే ఇవి ఖరీదెక్కువగా ఉంటాయి.

— అచ్యుతుని రాజ్యశ్రీ

తిప్పి "థాంక్స్ సార్! పాపం ముసిల్ది సుఖపడిం"దన్నాడు. మరోక్షణంలో మాయమయ్యాడు. ఎందుకు థాంక్స్ నాకెందుకు ? ఛీ!ఛీ! నేను హంతకుణ్ని! పాపాత్ముణ్ని!

నేను సైకిలు కోసం అప్పన్న కొట్టు దగ్గరికి వెళ్లాను. ఎందుకో తెలియదు, అక్కడ అప్పన్న అన్నాడు, "ఏం బాబు! జెండా ఎత్తేసిందా ముసిల్దాయి?" అని.

నేను, ముసిల్ది పడ్డ జాగాలో నెత్తురు మరకల్ని చూస్తున్నాను.

"ఎందుకు బాబు! రోజూ ఏదో ఒకటి జరగాల్సిందే. యిలాంటి మనకి అలవాటే" నన్నాడు, నేనడగని కిళ్లీ నా కోసం కడుతూ అప్పన్న.

కాయితం నోటు ముసిల్ది చెప్పినదాని ప్రాణం... "చూడు అప్పన్నా, దాని కాయితం కాని దొరికిందా?" అన్నాను. అదే నా అన్వేషణ.

"అదేంటి బాబు?" అప్పన్న ఉలిక్కిపడ్డాడు. "కాయితం అంటే?" అన్నాడు ఆశ్చర్యపడకుండా. నేను వెతుకుతూనే అంతా చెప్పేను.

"అదా?" నవ్వేశాడు అప్పన్న. "అది ప్రాంసరీ నోటయ్యుంటుందిలే బాబూ!" అన్నాడు. (ఇంకా వుంది)

"ఏం నోటు?"

"ఇంకేం నోటు బాబూ, ముసిల్ది ఐదువందల రూపాయలొకడికి అప్పిచ్చింది. ప్రాంసరీ నోటు రాయించినాది."

నేను కొయ్యబారిపోయినట్లయ్యాను. నా చెవులను నేనే నమ్మలేకపోయాను. "అప్పా? ప్రాంసరీ నోటు మీదా?"

"పాపం! కానీ, కానీ, కూడబెట్టింది.... పిచ్చి ముండ!" అప్పన్న దేవుడి పటం కేసి చూసి, "అంతా ఆ భగవంతుడి మాయ" అన్నాడు, లెంపలేసుకుని.

"ఎవరికిచ్చింది అప్పన్నా?"

"ఎవరికైతే ఎందుకు బాబూ యిక... ఎవరికో ఋణముండి పోయిచ్చినాది. పోయింది" అంటూ అప్పన్న, నా కుతూహలాన్ని గమనించడం మొదలుపెట్టాడు.

"నేను... నేను"

"ఏం చేస్తారు బాబూ?"

"ఊహ కాలేజికి వెళ్లాలి..." సైకిలెక్కిపోయాను.

అప్పన్న నవ్వేడు.

అప్పన్న నవ్వు నా చెవుల్లో వికటంగా ధ్వనించింది. దాని కర్థం ఏమిటా? అని ఆలోచించేను. ముసిలిదాని ప్రాణం దాని నోటు ఏమిటి? నోటు ఎందుకు అన్నీ ప్రశ్నలే మిగిలిపోయేయి! డబ్బుకీ, మనిషికీ యీ లంకె ఎందుకు? కడుపు కట్టుకుని, హీనమానాలకి గుర్రై, చీమల్లా దాచి పాముల పాల్జేసే యీ యాతన ఆ ముసిలిదానికెందుకు?

మా రాఘవరావు అగుపించాడు. "ఏంరా? బాబూ? క్లాసుకి రాలేదు. అప్పు చేసి పప్పు కూడు అన్నట్లు చలో! సినిమాకని పోయేవనుకున్నా..." అన్నాడు.

"లేదోయ్! అంత భయం ఎందుకోయ్ నీకు ? నీ అప్పు ఎగేస్తాననా?" నవ్వుతూ అడిగేను.

"ఎందుకూ? అంటాంవేం, డబ్బు యిచ్చుకున్నవాణ్ని నాయనా! అప్పు తీసుకున్న వాడికేం మజాగా వుంటుంది. కాని యిచ్చినవాడికి....?" రాఘవరావన్నాడు.

నేను నవ్వాను. నాకు ముసిల్దాని చివరి చూపు జ్ఞాపకాని కొచ్చింది.

నా ఈ నవ్వు కూడా అచ్చం యిందాకల నా చెవులబడిన అప్పన్న నవ్వులాగే వుంది-అనిపించింది నాకు.